


# సత్యవాక్యము

# The Word of Truth

## క్రైస్తవ మాసపత్రిక

MARCH - 2010

సంవత్సర చందా రూ. 50/-

# సంక్షిప్త వార్తలు

2010 ఫిబ్రవరి 3వ తేదీ బుధవారం నాడు కత్తిపూడి మండలం రౌతులపూడిలో మంచి సువార్త కూటము జరిగెను ఆ కూటమునకు స్థానిక సంఘస్థులు, గ్రామస్థులు పెక్కు సంఖ్యలో హాజరైరి. సోదరులు రోయస్ ఫ్రెడరిక్‌గారు మరొక యిద్దరు అమెరికాసోదరులు హాజరై వాక్య పరిచర్య చేసిరి. సోదరులు రిక్కీ గూటం గారు తర్జుమా చేసిరి . రిక్కీ గూటం గారి ఆధ్వర్యంలో ఈ కూటము ఫలభరితముగా జరిగెను. సోదరులు జాషువా గూటం గారి సహాయ సహకారములతో రౌతులపూడిలో కొన్నిసంవత్సరముల క్రితము ఒక చర్చి బిల్డింగ్ నిర్మింపబడెను. అప్పటినుండి సంఘము అభివృద్ధి జెందుచు యున్నది. రౌతులపూడిలో సోదరులు ఎమ్ముల దాసుగారు చాలకాలము నుండి వాక్యపరిచర్య చేయుచున్నారు. ఆయన వివాహ రిజిస్ట్రారుగా కూడ పనిచేయుచున్నారు.

2010 ఫిబ్రవరి 3వ తేదీ సాయంకాలం 5గంటలకు రిక్కీ గారు, రోయస్‌గారు, రిక్‌జాన్సన్ గారు, మరొక అమెరికా సోదరులు జగ్గంపేట మండలం జెడ్.రాగంపేటలో యున్న సంఘమును దర్శించి వారు ఏర్పాటు చేసిన కూటములో వాక్యము నందించిరి. విదేశీ సోదరులు రాగంపేట క్రీస్తు సంఘము యొక్క నూతన అలయమును చూచి సంతోషించిరి. జెడ్. రాగంపేటలో సోదరులు మల్లవరపు జోసఫ్ గారు వైద్యవృత్తి చేయుచు వాక్య పరిచర్య చేయుచున్నారు.

2010 ఫిబ్రవరి 5 వతేదీ నాడు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం క్రీస్తుసంఘ సువార్తికుల సదస్సు ఆచంటలో రిక్కీ గూటం గారి ఆధ్వర్యమున ఘనముగా జరిగెను ఆ కూటమునకు ప్రత్యేక అతిధిగా సోదరులు రిక్ జాన్సన్ గారు కూడ హాజరైరి. సోదరులు రిక్కీగూటం గారు మంచినాయకత్వం వహించి సదస్సును చక్కగా నిర్వహించిరి.

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH


P.o. Box -80, Kakinada,A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - ౩౦ | మార్చి - 2010 | సంచిక - ౩


## దాని విశ్వాసమును బట్టి సంఘము గుర్తింపదగును

( You can identify the church by its belief )

క్రొత్తనిబంధన సంఘమును దాని విశ్వాసమును బట్టి మనము గుర్తింప వచ్చును. యేసుక్రీస్తు నరావతారుడై వచ్చిన దేవుని కుమారుడని అది విశ్వసించును. మీరు మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడి అని యేసుప్రభువు ఈ లోకములో బోధింప నారంభించెను (మార్కు 1:15). "నేను ఆయుననని (అనగా దేవుని కుమారుడనని ) మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనే యుండి చనిపోవుదురని" ఆయున చెప్పెను (యోహాను 8:24). యేసు ఒక ప్రవక్తయని, లేక గొప్ప బోధకుడని నమ్మినంత మాత్రమున సరిపోదు. ఆయున నరావతారుడైన దేవుడని విశ్వసించాలి.

మెస్సీయను గూర్చి పాత నిబంధనలో చెప్పబడిన ప్రవచనముల నెరవేర్పు యేసుక్రీస్తు. ఆయన దేవుని కుమారుడు. "ఆయున దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును

ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:6-8). అందువలన ఆయనను ఒక ప్రవక్తగా అంగీకరిస్తే సరిపోదు. ఆయనే నరావతారుడైన దేవుడని అంగీకరించాలి. యేసుప్రభువు ఎవరో తెలియజేయుటకు పరిశుద్ధాత్మ వలన క్రొత్తనిబంధన గ్రంథము మనకు వ్రాయబడినది. ఆయన శరీరధారియైన దేవుడు. ఈ లోకానికి మానవునిగా వచ్చి మానవుల మధ్య జీవించిచలించిన దేవుడు.

"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను" (యోహాను 1:1). "ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను"(యోహాను 1:14). పరిశుద్ధాత్మావేశము వలన ఈ మాటలను వ్రాసిన యోహాను, యేసుప్రభువే దేవుని కుమారుడని నిరూపిస్తు తన సువార్త గ్రంథమునిట్లు ముగించాడు: "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసుతన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును, ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30-31).

నజరేయుడైన యేసే క్రీస్తని, సజీవుడగు దేవుని కుమారుడని విశ్వసించుటలో క్రొత్తనిబంధన సంఘమును మనము గుర్తింప వచ్చును (మత్తయి 16:16). నేనును, నాతండ్రియు ఏకమై యున్నామని యేసుచెప్పెను (యోహాను 10:30). "నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితినని" ఆయన చెప్పెను (యోహా 6:38). గనుక "నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడని" ఆయన చెప్పెను (యోహాను 14:9). అందువలన సర్వాధిపతియైన యేసు ప్రభువు రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునై యున్నాడని క్రీస్తు సంఘసభ్యులు విశ్వసించుదురు (1తిమోతి 6:15). మరియు మానవులందరు ఆయన అధికారమునకు లోబడవలెనని విశ్వసించుదురు.

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్షవిధించబడునని" యేసు చెప్పెను (మార్కు 16:16). యేసుప్రభువు దేవుని కుమారుడని నమ్మి, ఆయన చెప్పిన రీతిగా బాప్తిస్మము పొందిన వారందరు క్రొత్తనిబంధన సంఘమగుదురు. క్రీస్తునం

దలి ప్రగాఢమైన వారి విశ్వాసము వలన క్రీస్తు సంఘమును మనము గుర్తించగలము.

మరియు, క్రొత్తనిబంధన సంఘమును క్రీస్తు మాటలకు అది చూపించు విధేయతను బట్టి గుర్తించ గలము. "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు" అని యేసుప్రభువు చెప్పారు (యోహాను 8:31). నిజక్రైస్తవులు వారు దేవునికి చూపించే విధేయతను బట్టి గుర్తింపబడతారు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని ఆయన చెప్పెను (యోహాను 14:15). యేసుప్రభువు శిష్యులమని చెప్పుకొనేవారు, ఆయన చెప్పిన మాటలకు విధేయత చూపాలి. "నేను మీకాజ్ఞాపించువాటిని చేసిన యెడల మీరు నా స్నేహితులై యుందురని" ఆయన చెప్పారు (యోహాను 15:14). "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వానియొద్దకు వచ్చి నివాసము చేతుము" అని ఆయన చెప్పారు (యోహాను 14:23).

అయితే యేసే ప్రభువని ఒప్పుకొంటే మాత్రము సరిపోదు గాని ఆయన మాటలకు విధేయత చూపుట అవసరమని వారు గ్రహించారు. వారు బాప్తిస్మము పొందారు. "వారు అపొస్తలుల బోధయందును సహవాసమందును రొట్టె విరుచుట యందును ప్రార్థనచేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42).

విశ్వాసముతో కూడిన విధేయత చూపు స్వభావము జీవితాంతము వరకు యుండాలి. మరణపర్యంతము నమ్మకముగా నుండుము, నేను నిత్యజీవ కిరీటమిచ్చెదనని ఆయన వాగ్దానము చేసారు (ప్రకటన 2:10). నీవు క్రొత్తనిబంధన సంఘసభ్యుడవా? ఇంకో మాటలో, నీవున్న సంఘము క్రొత్తనిబంధన ప్రకారమున్నదా ? ఆలోచించుము.

**గమనిక:**

సత్యవాక్కు మాస పత్రిక కావాలంటే సంవత్సరమునకు 50/- రూ॥లు చెల్లించవలెను

# మానవ నిర్మాణ శాస్త్రములో దేవుని రుజువు

## (Evidence of God in Anthropology)

ప్రకృతి వేదాంతుల ప్రకారము, డార్విన్ ప్రకారము మానవులు జంతువులు మాత్రమే. వారు కోతులు, కొండముచ్చులు లాంటి పూర్వీకులులోనుండి కలిగినవారు. డార్విన్ ప్రకారము మానవులు ప్రకృతి ఎంపికను బట్టియు(Natural Selection) పరిణామ క్రమమును బట్టియు ఉద్భవించిన వారు. వారు దేవుని సృష్టి క్రియ యొక్క ఫలితము కాదు.

డార్విన్ మానవజాతి ఉద్భవించిన రీతిని గూర్చిన తన అభిప్రాయములను వెల్లడి పరచిన తరువాత ఒక చిత్రకారుడు ఆ యభిప్రాయములను చిత్రరూపములో వర్ణించాడు. మొదటి అకారము గలవాడు కోతివలె మోకాళ్ళవరకు వంగినడుచుచున్నవాడు, తదుపరి మూడు దశలలోను ఈ కోతి ఆకారములో యున్నవాడు క్రమేపి పరిణామము జెంది చివరకు మానవుని వలె కనబడుచున్నాడు. అఖరిచిత్రం ఆధునిక మానవుడు నిటారుగా నిలబడి నడుచున్నట్లుగు పడుచున్నాడు.

మానవ పరిణామము ఈ రీతిగా సంభవించినట్లు శిలాజములు (Fossil) రుజువు లేమీ లేకపోయినను, ఈ చిత్రములు అనేక అచ్చుపుస్తకములలోను మేగజైనులలోను మ్యూజియమ్‌లలోను ప్రదర్శింపబడుచున్నవి.

దీనికి భిన్నముగా దేవుడు మానవుని తన స్వరూపమందు తనపోలిక చొప్పున చేసెనని బైబిలు చెప్పుచున్నది. "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను, దేవుని స్వరూపమందు వాని సృజించెను, స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను" (ఆదికా 1:27). దేవునికి మానవునికి లక్షణముల పోలిక భౌతికము కాదు, గాని ఆత్మీయము. దేవుడు ఆత్మయై యున్నాడు (యోహా 4:24). మరియు ఆత్మకు భౌతిక శరీరముండదు (లూకా 24:49).

ఈ రెండు భావాలలో యేది సరియైనది? మానవులు కేవలం జంతువులు మాత్రమేనా? లేదా దేవుడు మనలను తన స్వరూపమందు సృజించి జంతువులకు లేని లక్షణాలతో మనలను దీవించెనా? దిగువ సంగతులు ఆలోచించుము :

### దేవుని వలె జ్ఞానయుక్తం (Like God in Intelligence):

సాధారణముగా మానవులు

జంతువుల కంటె హెచ్చయిన జ్ఞానము గలవారు. పార్పోయిజ్‌లు, చింపాజీలు, కొన్ని రకములైన కుక్కలు జ్ఞానముగలవే, గాని అవి సామాన్య మానవుని కంటె జ్ఞానము గలవి కావు. జంతువులలో యేది అ,ఆ,ఇ,ఈలు నేర్చుకొని చదువగలదు? భాష మాట్లాడగలదు? వ్యాకరణానుసరమైన సంభాషణ చేయగలదు? మైక్రోస్కోపు సహాయముతో యేది బాక్టీరియా స్టడీ చేయగలదు ? భౌతిక శాస్త్ర సూత్రములను బట్టి వెలుగు వేగమును, ఆకర్షణ శక్తి ప్రభావమును చింపాంజీ కనుగొనగలదా?

1856లో జర్మనీలో నియాండర్తల్ లోయలో పురాతన మానవ అవశేషములు కనుగొనబడెను. ఈ నియాండర్తల్ మనుష్యుడు మానవజాతి యొక్క ఆది మనుష్యుడని భావించబడెను. అతడు గుహలలో నివసించుచు వంగినడుచు వానిగా చూపించబడెను. కోతులకు మానవులకు మధ్యనున్న వానిగా చూపించబడెను. గాని శాస్త్రజ్ఞులు ఆ నియాండర్తల్ మనుష్యుడు నిజముగా మానవుడేయని అంగీకరించుచున్నారు. మనవలె అతడు నిటారుగా నడిచేవాడు. మనకంటె కొంచెం పెద్ద మెదడు కలిగినవాడు.

దేవునివలె సృజనాత్మకం (Like God in Creativity):

ఇండియానా యూనివర్సిటీలో యున్న సైకాలజీ ప్రొఫెసరు ఒకాయన పసిబిడ్డ నేర్చుకోగలిగినంత మట్టుకు చింపాంజీకి మనం నేర్పించవచ్చని చెప్పారు. దాని IQ అల్పస్థాయిలో యున్నది.

ఆ ప్రొఫెసరుకొక బిడ్డ పుట్టినపుడు అతని సిద్ధాంతమును పరీక్షించాలనుకొన్నాడు. అతని కొడుకు మూడుదినముల వయసున్నప్పుడు ఆసుపత్రి నుండి ఇంటికి తీసికొని వెళ్లారు. అదేరోజున మూడు రోజుల వయస్సున్న ఒకే చింపాంజీ పిల్లను కూడ ఆయన తీసికొని వెళ్లారు. ఒకే రకమైన వాతావరణములో, ఒకే విధముగ ఆ చిన్న బాలుడు, చింపాంజీ పిల్ల పెంచబడ్డారు. ఇద్దరికి ఒకే విధముగ ప్రేమ, అనురాగం, ఆప్యాయత, విద్య అనుగ్రహించబడెను.

చివరకు డా॥ కెల్లోగ్ గారు తన మనసు మార్చుకొన్నారు. చింపాజీ వ్రాయలేక పోయింది. చదువలేక పోయింది. మానవులు చేయగల సంగతులు చేయలేక పోయింది.

జాన్ క్లేటన్ అనునతడు తాను పెంచుకొన్న కొడుకు యొక్క IQ 55 వున్నాదన్నాడు. అది కొన్ని జంతువుల కంటే తక్కువే. అయినను ఈ టిమ్ అనేబాలుడు జంతువులు, చెట్లు, పువ్వుల యొక్క బొమ్మలు గీసేవాడు. బాగా

తెలివిగల చింపాంజీలు చింపిరి గీతలను మినహాయేమీ గీయలేవు. ఆరునెలలు బాలుడు గీసే గీతలవలె అవి యుంటాయి. టీమ్ పాటలు వ్రాసేవాడు, భోజన బల్ల యొద్ద ప్రార్థన చేసేవాడు. అతడు తెలివిగల వాడైనందున కాదుగాని, మానవుడై నందున ఈ పనులు చేయగలిగాడు. జంతువులకు లేని సృజనాత్మక శక్తిని మానవులు కలిగియున్నారు. మానవుని సృజనాత్మక శక్తి సృజనాత్మక దేవుని సూచించుచున్నది. దేవుడు తన స్వరూప మందు మానవుని సృజించారు.

**దేవునివలె నైతికతత్వం (Like God in Morality):**

ప్రకృతి శక్తుల సమ్మేళనము వలన మానవుడుద్భవించినవాడైతే మంచి చెడుగులంటూ యేమీ వుండవు. మంచి చెడుగు అంటూ యేమీ లేకపోతే మదర్ తెరీసాకు హిట్లర్‌కు భేదమేమి వుండదు. కండలుగలవాడే వుండతగునని (Survival of the Fittest) హిట్లర్, డార్విన్ కూడా భావించారు. యేసు ప్రభువు, మదర్ తెరీసాలయితే రోగులకు, బలహీనులకు పరిచర్య చేసారు.

హిట్లర్ కంటే మదర్‌థెరిసా ఘనురాలని నీవు బలంగా నమ్మితే మంచి చెడుగులు విచక్షణ జ్ఞానము గలవాడవని నిరూపించుచున్నావు. అన్యాయమును నీవు అసహ్యించుకొని, దుర్మార్గతను నీవు ఖండించు వాడవైతే మానవులు లోబడవలసిన నైతిక చట్టము నందు నీవు నమ్ముచున్నవాడవని రుజువు పరచుచున్నావు. నైతికచట్ట మున్న చోట ఆ చట్టమునిచ్చిన కర్తయొకడున్నాడు.

చెడ్డ పనులు చేసినప్పుడు మానవులందరు అపరాధ భావము కలిగి యుంటారు. జంతువులు ఎన్నడు అట్టి భావములను కలిగియున్నట్టి రుజువు యేమీ లేదు. సింహము తన ఆహారము కొరకు జింకను చంపి తినునప్పుడు ఏమైనా విచారించునా? అపరాధభావము కలిగి యుండునా? పిల్లిని తరుము చున్నప్పుడు కుక్క విచారించునా? మానవులు మాత్రమే అంతరాత్మలో బాధపడుదురు.

దుష్క్రియలు చేసినప్పుడు మన మెందుకు అపరాధులము గా భావిస్తా ము? మనం నైతిక దేవునిచే సృష్టింప బడినందున అట్లు భావిస్తాము.

**దేవుని వలె క్షమా గుణము (Like God in Forgiveness):**

కొన్ని జాతి కుక్కలు ఇతరులెవరైనా తమకు హాని చేస్తే వారిని క్షమించవు. అట్టివారు ఎప్పుడు కనబడినా వారిని చూచి మొరుగుచునే యుంటాయి. మా ప్రక్కింటి అతను మా యింటికి ఎప్పుడు వచ్చినా అతడు లోపల ప్రవేశింపకుండ మా కుక్క తెగ

మొరుగుతాది. ఒకానొకప్పుడు అతడు దానిని కొట్టజూచాడు. అప్పటి నుంచి అది అతనిని క్షమించలేదు!

తమకు హాని చేసిన వారిని జంతువులు క్షమించవు. మానవులు మాత్రమే క్షమిస్తారు. క్షమాగుణము లేకపోతే మానవులు ఎక్కువ కాలము సహజీవనం, కాపురం చేయలేరు.

జంతువులు కంటే మానవులు ఎందుకు వేరుగా యున్నారు? మనం ఎందుకు క్షమిస్తాము? మన ప్రవర్తనను ఎందుకు మార్చుకొంటావము? ఏలయనగా మనము క్షమాగుణము గల జాలిగల సృష్టికర్త స్వరూపములో చేయబడినందున.

**దేవుని వలె ఆత్మ జ్ఞానము:**

జంతువులు ఆలోచిస్తాయి గాని వాటి తలంపులను గూర్చి అవి ఆలోచించవని అగస్టిన్ అనునతడు చెప్పాడు. మన విశ్వాసమును గూర్చిన నమ్మకాలు మనకున్నాయి. గాని జంతువులకు అట్టి దేదీ లేదు.

మానవుని యొక్క అంతరాత్మ, ఆత్మ జ్ఞానము కేవలము మెదడు యొక్క పని మాత్రమే కాదని శాస్త్రజ్ఞులు చెబుతారు. మానవుని మనస్సు మెదడు పరస్పరం పనిచేస్తాయి గాని అవి రెండూ వేర్వేరు. ఒకటి భౌతికం రెండవది ఆత్మీయం. ఒకటి దృశ్యమైనది. రెండవది అదృశ్యమైనది. భౌతిక పదాలతో వర్ణింపజాలని అహం ఆత్మ మానవునికున్నాయి. "నేనొక ఆత్మను నాకొక శరీరమున్నది" యని జె.పి. మోర్లాండ్ అనునతడు చెప్పాడు.

ఈ ఆత్మ జ్ఞానము మానవునికెక్కడ నుండి వచ్చినది? అది పదార్థము కాదు; అది పదార్థము నుండి కలిగినట్లు ఏవిధమైన రుజువు లేదు. మానవుని అంతరాత్మను డార్విన్ గాని అతని అనుచరులు గాని వివరించలేరు. అయితే అది ఆత్మ జ్ఞానముగల, ఆలోచనపరుడైన దేవుని నుండి కలిగినదని, అట్టి స్వరూపము గల మానవుని ఆయన సృజించెనని బైబిలు చెప్పుచున్నది.

**దేవుని నారాధించే ఆశ : (The Desire to worship God):**

ఒక ఉన్నత మూర్తిని ఆరాధించే లక్షణాలను మానవులు కలిగి యున్నారు. మానవులెంత నాగరికులైనా, అనాగరికులైనా సరే, ఎంత ఒంటరిగా జీవించుచున్నా సరే వారు ఒక ఉన్నతమూర్తిని తప్పక ఆరాధిస్తారు.

జంతువులకు ఆరాధించే శక్తిగాని కోరికగాని యేమీ వున్నట్లు కనబడదు. IQ ఎక్కువగల జంతువులు కూడ ప్రార్ధనలో తలవంచవు. పాటలు పాడవు, ఆరాధించవు. గాని తక్కువ IQ గల మానవులైనను దేవుని యందు విశ్వాసముంచుతారు, ప్రార్థిస్తారు. పాటలు

పాడతారు, ఆయనను స్తుతిస్తారు.

యిట్టి ఆరాధించే శక్తిని మానవు లెందుకు కలిగియున్నారు? ఆత్మయైన దేవుని స్వరూపమందు వారు సృజింపబడి యున్నారు. "శాశ్వత కాల జ్ఞానము ను నరుల హృదయమందు "ఆయన ఉంచి యున్నాడు (ప్రసంగి 3:11).

# సాతాను ఎట్లుంటాడు ?

## (What is Satan Like ?)

**సాతాను అపవాది : (కీర్తన 109:6).**

అపవాది అనగా నిందలు మోపువాడు, నేరా రోపణచేయువాడు. వాడు యోబుపై నిందలు మోపాడు (యోబు 1:7–8). గాని దేవుడు యోబు పక్షమున వాదించాడు. దేవుని యెదుట సాతాను మనపై నేరారోపణ చేయునప్పుడు యేసు మన పక్షమున ఉత్తరవాదిగా యుండి వాదిస్తారు. "ఎవడైనను పాపముచేసిన యెడల నీతి మంతుడైన యేసు క్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు" (1 యోహాను 2:1). ప్రకటన 12:10). చదువుము.

**వాడు మారువేషము ధరిస్తాడు (మత్త 13:24–30, 36–40, 2 కొరింథీ 11:13–15).**

వాడు మనలను గజిబిజి చేయ యత్నిస్తాడు. దేవుని సృష్టిని ప్రతిసృష్టిగా చేసి మనలను సులభముగా మోసము చేస్తాడు. గాని వాని పనులన్నీ నకిలీవే. గోదుమలు, గురుగులు ఉపమాన ములో శత్రువు వచ్చి గోదుమలు, విత్తి పోయెను. గురుగులు చూడడానికి గోదుమల వలె కన్పడును, గాని అవి విషపూరిత బీజములు. నీవు ఆశ్చర్యపడవచ్చును గాని, సాతానుడు మత వ్యాపారములో యున్నాడు! వారికి నకిలీ దేవుళ్లున్నారు, నకిలీ సంఘములున్నాయి, నకిలీబైబిళ్లు న్నాయి, నకిలీ బోధకులున్నారు. మానవులందరు నిర్దేవులుగా యుండాలని వాడు కోరును. అయితే వారు విగ్రహారాధకులుగాను, అబద్ధ బోధకులుగాను యుంటే సంతృప్తి చెందుతాడు, అయితే అసలైనదేదో, నకిలీదేదోవ్యత్యాసం తెలిసికొనాలంటే వాటిపై దేవుని వాక్యపు వెలుగును ప్రసరిస్తే సరిపోతుంది (1థెస్స 5:21; 1 యోహాను 4:1).

**సాతాను అబద్ధికుడు, మోసగాడు, నరహంతకుడు : (యోహా 8:44).**

ఏదెను వనము దగ్గరనుండి

వాడు మనుష్యులకు అబద్ధమునే పలుకుచున్నాడు. మరణం వాని వలన ఈలోకానికి వచ్చింది. గనుక ఆదాము హవ్వలనుండి నేటి వరకు మరణించిన వారందరికీవాడు బాధ్యుడు, "సర్పము తన కుయుక్తి చేత హవ్వను మోసపరచి నట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడల నున్న సరళత నుండియు పవిత్రతనుండియు ఎట్లయినను తొలగిపోవునేమోయని భయపడు చున్నానని" పౌలు కొరింథీయులకు వ్రాసాడు (2 కొరిం 11:3).

**వాడు ఈ లోకాధిపతి :**

(యోహాను 12:13; 14o30; 16:11; 1 యోహాను 5:19). సాతాను ఈయుగ సంబంధమైన దేవత (2 కొరింథీ 4:4). ప్రస్తుతానికి దేవుని కంటే వానికే ఎక్కువ అనుచరులున్నారు (మత్త 7:13-14). నిజానికి ఈ లోకము సృజింపబడిన నాటినుండి అనీతి మంతులకంటే నీతిమంతుల సంఖ్య, ఏదెనులో ఆదాము హవ్వలుంచ బడినప్పుడును, జలప్రళయము తరువాత నోవహు తన కుటుంబము ఆరిన నేలపై అడుగు పెట్టి నప్పుడు మాత్రమే ఎక్కువ యుండెను. అయినను, దేవుడు తన చిత్తమును అలవరింప మొదలు పెట్టినప్పుడు సాతాను, వాని అనుచరులందరు ఆయనకు లోబడుదురు (ప్రక 22:2-3; రోమా 14:11; ఫిలిప్పీ 2:10).

**సాతాను మన విరోధి: 1 పేతురు 5:8-9.** సాతాను అను పదమునకు విరోధి యని అర్థము. వాడు మనకు కనబడడు గాని సమీపముగానే యుండి మన కొరకు ఉచ్చులొగ్గును (2 తిమో 2:24)."మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడి చ్చుసర్వాంగ కవచమును ధరించుకొనుడి ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను అధికారులతోను ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము" అని అందుకే పౌలు వివరించాడు (ఎఫెసీ 6:11-12).

**సాతాను నాశనము చేయువాడు (ప్రక 9:11).**

సాతాను పాతాళపుదూత. హెబ్రీ భాషలో వానికి అబద్దోననియు గ్రీకు భాషలో అపొల్లోయోననియు పేరు, అనగా నాశనము చేయు వాడని యర్థము. ప్రతి వ్యక్తిని, నాశనం చేయడం వాని ఉద్దేశ్యం. ప్రతి మనిషి ఆరోగ్యాన్ని వాడు పాడు చేయును, ప్రతివ్యక్తి యొక్క మనశ్శాంతిని వాడు పాడుచేయును. ప్రతి స్నేహాన్ని, ప్రతి కన్యయొక్క పవిత్రతను ప్రతి వివాహ సంబంధాన్ని వాడు పాడు చేయ ప్రయత్నిం చును. ప్రతి బోధకుని విశ్వాసాన్ని, ప్రతి స్థానిక సంఘ ఐక్యతను. ప్రతి ఆత్మను వాడు కూలదోయ

ప్రయత్నించును. వాడు నాశన పాత్రుడు.

**సాతాను చేయు పనులు**

**వాడు మోసగించును:**

ఆదికా. 3:1; మత్త 16:21-23; 2 కొరింథీ 2:11; 11:3; 14; 2 థెస్స 2:9; ప్రక 2:9.

ఏదెనులో ఆదాము హవ్వలను మోసగించాడు. నాటినుండి నేటి వరకు వానిది అదే పని. దేవుడు చెప్పింది సరికాదని మనకు చెప్ప ప్రయత్నిస్తాడు. వానిని గూర్చి జాగ్రత్త :

**వాడు సంశయమును రేకెత్తించును : ఆది.కా. 3:1**

దేవుడు చెప్పినది నిజమా? యని దేవుడు చెప్పినది నిజము కాదని మనకు చెబుతాడు.

వాడు దేవుని వాక్యమును ఎత్తి కొని పోవును: మత్త 13:19; మార్కు 4:15, వాక్యమును మానవుల హృదయములో నుండి ఎత్తికొని పోయి వారిని సత్యము నుండి మళ్లించును (1తిమో 5:15). లేఖనములను వక్రీకరించుట ద్వారా తరుచు వాడు ఈ పనిచేయును (మత్త 4:6).

దేవుని వాక్యము బోధింప బడుచుండగా ప్రజలు వినకుండా వాడు వారి మనస్సులను వలుచోట్లకు నడిపించును. గనుక ఏకాగ్రతతో వినాలి.

**వాడు ఉరి ఒగ్గును: 1 తిమో 3:7.**

సాతాను యొక్క ఉరిలోనుండి తప్పించుకొని మేలు కొనాలని పౌలు హెచ్చరించుచున్నాడు. త్రాగుబోతులు, మాదక పదార్థముల కలవాటు పడిన వారు, ఆయా వ్యసనములకు బానిసయైనవారు సాతాను ఉరిలో పడినవారే. గనుక మెలకువగా యుండుము.

వాడు మన మనస్సును, హృదయాన్ని కంట్రోలు చేయాలను కొంటాడు. 1 దినవృ 21:1 నుండి; అపో.కా. 5:3). అశ్లీల పుస్తకాలు, మేగజైనులు, సినీమాలు, ఇంటర్నెట్ వగయిరాలు వాడు ఉపయోగించే పరికరాలు గనుక వివేచించు.

**వాడు శరీరములను నాశనం చేయును.**

యోబు శరీరాన్ని పాడు చేసాడు (యోబు 1:13; 2:4-7). దానిని పౌలు తన శరీరములో యున్న ఒక ముల్లు అని చెప్పాడు. తన శరీరములో యున్నముల్లు అతని నలుగ గొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెనని అతడు చెప్పాడు (2 కొరింథీ 12:7; మత్త 17:5-18; లూకా 13:16; అపో.కా. 10:38). మనలను శోధించుటకు భౌతిక విపత్తులను, అనారోగ్యాన్ని వాడుకొంటాడు.

**వాడు మన ఆత్మీయ వనిని అడ్డుకొంటాడు.**

"పౌలను నేను మీ యొద్దకు పలుమారులు రావలెనని యుంటిని

గాని సాతాను మమ్మును అభ్యంతర పరచెను" అని థెస్సలోనికయులకు అపో. పౌలు వ్రాసాడు (1థెస్స 2:18). గలతీ 5:7 చదువుము.

వాడు మనలో గర్వము రేకెత్తించును. ఇతరులను చులకనగా చేయునట్లు మనలను వాడుకొనును (1 తిమో 3:6-7).

**వాడు హింసించును: (ప్రకట 2:10).**

దేవుని ప్రజలు యుద్ధ భూమిలో సైనికులు గాని ఒక్కోసారి వారే యుద్ధ భూమి యగుదురు. దెబ్బలు కొట్టడానికి వాడు యితరులను వాడుకొంటాడు. గాని ప్రతి దుర్మార్గత వెనుక వాడుంటాడు (మత్త 16:23; లూకా 22:3; అపొ.కా. 13:10). మంచిగా యున్నప్పుడే మనం దేవుని వాక్యానికి లోబడితే మన విశ్వాసము బలహీనమైనది (మత్త 7:24-27; 13:20, 21). పరీక్షింపబడని విశ్వాసము నమ్మదగినది కాదు (యాకోబు 1:1-8; 1 పేతురు 1:3-9).

పాపము చేసినప్పుడు వాడు మనలను నిందించును, నిరుత్సాహ పర్చును: (2 కొరింథీ 2:6-11). సాతానుడు ఎప్పుడు ప్రయత్నంచేయుచునే యుంటాడు.

అపవాదికిని వాని దూతలకును నరకము సిద్ధపరచబడెను, గాని క్రీస్తును నిరాకరించి అపవాది మాటలను నమ్మువారు వానితో కూడ నరకములో బాధింపబడుదురు (మత్త 25:41; ప్రక 20:11-15). అపవాదితో కాలము గడుపకుండా యుండడానికి నీవు జాగ్రత్తపడాలి. సాతాను యొక్క ఉరినుండి తప్పించుకోవాలంటే నీవు యేసు ప్రభువునందు విశ్వాసముంచాలి, నీపాపముల విషయమై మారుమనస్సు పొందాలి, యేసేదేవుని కుమారుడని నీనోటితో ఒప్పుకొనాలి, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 8:35-40). తదుపరి వాని మార్గములో ప్రవేశించకుండునట్లు మరణపర్యంతము క్రీస్తుకు నమ్మకముగా యుండాలి (2పేతురు 2:20-22; ప్రక 2:10).

-ఎలెన్ వెబ్స్టర్

# "ఈ బండ మీద"

## (Up on this Rock)

ఫిలిప్పుదైన కైసరయ వాస్తవముగా ఒక బండపై నిర్మించబడిన పట్టణము. అపట్టణ ప్రాంతములో యేసు తన శిష్యులను మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని అడిగెను (మత్త 16:13). వారు రకరకాల జవాబు నిచ్చిరి. కొందరు ఆయన బాప్తిస్మమిచ్చు యోహానేననియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచుండిరి. అప్పుడు ప్రభువు తన శిష్యులనే నేరుగా ఒక ప్రశ్న అడిగారు : మీరైతే నేనెవడనని చెప్పు కొనుచున్నారు?" అని అడిగెను (మత్త 16:15). అప్పుడు పేతురు తన విశ్వాసమును ఘనముగా ఒప్పుకొనెను: "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు". పేతురు ఈ ముగింపుకు వచ్చుటకు అనేక సంగతులు కారణమా యెను. మన ప్రభువు చేసిన అద్భుతముల నతడుతిలకించాడు, సాటిలేని ఆయన బోధనలనాలకించాడు, ఆయన పరిపూర్ణ జీవితమును పఠించాడు, మిగిలిన అపొస్తులులందరి హృదయ భావములను బహుశ పేతురు పలికాడు. వారిలో యెవరు అతని మాటను కాదనలేదు.

ఆయన దేవుని కుమారుడని పేతురు ఒప్పుకొనగా యేసు ఇట్లు చెప్పెను: "సీమోను బర్‌యోనా , నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనే కాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యము యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును" (మత్త 16:17-19). ఇది చాల ప్రాముఖ్యమైన వాక్యభాగము. దానిలో విపులముగా చెప్పబడిన సత్యములను గమనించుము.

### సంఘము క్రీస్తుచే స్థాపించబడెను

మనము చదివిన మొదటి సత్యమేమంటే క్రొత్త నిబంధన సంఘము క్రీస్తుచే స్థాపించబడెను, నా సంఘమును కట్టుదునని అపొస్తలులకు క్రీస్తు వాగ్దానము చేసెను. క్రీస్తుచే స్థాపించ బడిన సంఘము ఒక దైవిక జీవి. అది విశ్వాసము లోను, బోధలోను. పాలన పద్ధతిలోను, ఆరాధనలోను, ఐక్యత

లోను మరియు సభ్యత్వ షరతులలోను ప్రభువు కోరు రీతిగా యుండును. ఈ విషయములలో సంఘము పరిపూర్ణమూ యున్నది; అది అభివృద్ధి చేయబడలేదు. అట్లు ఆయన తన సంఘమును, ఆదిమ సత్య సంఘమును స్థాపించుటలో మరొకడెవడును దైవాధికారమును పొందలేదని ఆయన చూపించెను.

సంఘమును స్థాపించుటను గూర్చి క్రీస్తు పలికినప్పుడు, అది తనదైనట్లు "నా సంఘమును" కట్టుదును అని పలికెను. అందువలన సంఘము క్రీస్తుది. అది క్రీస్తు సంఘము ఏలయనగా ఆయన దానిని కట్టెను. మరల, సంఘమును ఆయన తన స్వరక్తమిచ్చికొనెను కనుక సంఘము క్రీస్తుకే చెందును (అపొ.కా. 20:28; ఎఫెసీ 5:25-27). ప్రభువు యొక్క స్థానిక సంఘములను గూర్చి పలుకుచు వాటిని "క్రీస్తు సంఘములు" అని అపొ. పౌలు చెప్పెను (రోమా 16:16).

**సంఘము పేతురుపై నిర్మించబడలేదు.**

రెండవదిగా, సంఘము పేతురుపైగాక పేతురు చేసిన ఒప్పుకోలుపై అనగా నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు అను దానిపై నిర్మించబడెను. ఈ బండమీద -అని యేసు చెప్పినప్పుడు ఆయన నేరుగా లేక వ్యక్తిగతముగా తనను గూర్చి గాని లేక పేతురునుగూర్చి గాని పలుకలేదు. అట్టయితే ఈ బండ యేమిటి? నిశ్చయముగా అది పేతురు ఒప్పుకొనిన సత్యమే. ఆసత్యముపైన సంఘము స్థాపించబడెను. దానిపైననే అది నేటికిని నిలిచియున్నది. ఈ సత్యమే క్రైస్తవ్యము యొక్క ఆధారము. యేసు దేవుని కుమారుడను సత్యమును సంఘ సభ్యుడగుటలో ప్రతివాడును విశ్వసించి ఒప్పుకొనవలెను. (అపొ.కా. 8:37); రోమా 10:9,10).

మత్తయి 16:18లో మూడు గ్రీకు పదములున్నవి, వాటిని మనము జాగ్రత్తగా గమనించవలెను:

1. పెట్రాన్ -అనగా పేతురు అని అనువదించబడినది. ఇదొక నామవాచకము, పుంలింగము, రాయి, రాతి ముక్క లేక చిన్నరాయి అని దీని యర్థము.
2. పెట్ర - అనగా బండ యని అనువదించబడినది. నామవాచకము, స్త్రీలింగము. పెద్ద బండయని, గొప్ప బండయని అర్థము. పెట్రాస్ అను పదము గాక వేరొక పదము.
3. ఎక్లీషియా - అనగా సంఘము అని అనువదించబడినది. నామవాచకము, స్త్రీలింగము. పిలువబడినది. సమాజము లేక సంఘము అని యర్థవము. (అపొ.కా. 19:32, 39, 41). ఈ లోకమునుండి ఆత్మీయముగా పిలువబడిన ప్రజల సమాజము అని ఇక్కడ దాని యర్థము.

పేతురు పై సంఘము స్థాపించబడెనని నమ్మువారు ఇక్కడ క్రీస్తు, "పేతురు, నీవు బండవు. ఈ బండమీద" నా సంఘమును కట్టుదును" అని చెప్పెనను కొందురు. దీనినుండి మిగిలిన అపొస్తలులమీదను, సంఘమం తటిమీదను పేతురు ఘనత గలవాడని వారనుకొందురు. అయితే యేసు చెప్పినది అది కాదు.

యేసు ఉపయోగించిన పదములు పేతురు సంఘము యొక్క పునాది అనే అపోహను తొలగించుచున్నవి. గమనించుము:

1) క్రీస్తు తన సంఘము యొక్క నిర్మాణికుడు
2) యేసుక్రీస్తు దేవుని కుమారుడను సత్యమే ఆ బండ, అది సంఘముయొక్క పునాది.
3) పేతురు దాని ద్వారముయొద్ద తాళపుచెవులను పట్టుకొని యున్నాడు.

ఉపమానములోని ఒక వ్యక్తి ఒకే సమయమందు రెండు స్థానముల నాక్రమించుకొనుట వ్యాకరణ రీతిగా యుక్తము కాదు. గనుక యేసు పేతురును ఎక్కడ ఉంచెనో అక్కడనే అతడున్నాడు అనగా తాళపుచెవులు కలిగియున్న ద్వారపాలకునిగా యున్నాడు.

క్రీస్తు జన్మించక కొన్ని వందల సంవత్సరముల పూర్వము యెషయా యిట్లు ప్రవచించెను: "ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు. సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే. అది పరిశోధింపబడిన రాయి. అమూల్యమైన తలరాయి. బహుస్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది. విశ్వసించు వాడు కలవరపడడు" (యెషయా 28:16). అపొస్తలుడైన పేతురు ఈ ప్రవచనమును క్రీస్తుకు వర్తింపజేసి ఆయనే సీయోనులో వేయబడిన ఏర్పరచబడినదియు అమూల్యమునగు ముఖ్య మూలరాయి యని ప్రకటించెను. క్రైస్తవులు ఆయన మీదనే నిర్మించ బడిరి. అట్లే క్రైస్తవులు కూడ సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా అనగా సంఘముగా కట్టబడియున్నారు. "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పిన మాటలను పేతురు ఇట్లు అర్థము చేసికొనెను. (1పేతురు 2:3-8, అపొ.కా. 4:11-12; ఎఫెసీ 2:18-22).

యేసుక్రీస్తు దేవుని కుమారుడను దానిపైననే గాని సీమోను పేతురుపై సంఘము స్థాపించబడలేదనునది అపొ. పౌలు కొరింథులోని సంఘమునకు వ్రాసిన మాటల వలన మరికొంత నిర్ధారణ యగుచున్నది. "వేయబడినది తప్ప మరి యొక పునాది ఎవడును వేయనేరడు : ఈ పునాది యేసు క్రీస్తే" (1 కొరింథి 3:11;10:4). యేసే క్రీస్తని పౌలు ప్రకటించినప్పుడు అపట్టణములో అతడు పునాది వేసెను (అపొ.కా. 18:1-5).

క్రీస్తు యిట్లు చెప్పెను: "నీవు పేతురువు (Petros) ఈ బండ (Petra) మీద నా సంఘమును కట్టుదును". క్రీస్తు తన సంఘమును Petros మీద గాక Petra మీద కట్టుదునని ప్రకటించెను.ఏదోము బండలో నుంచి మల్చబడిన పట్టణ మును అపొస్తలులు ఎరిగియున్నవారు గనుక ఈ బండమీద నా సంఘమును కట్టుదును అని యేసు చెప్పిన మాటల యొక్క అర్థమును అనగా పేతురు పై గాక అతడు ఒప్పుకొనిన సత్యముపై, ఆయన దైవత్వముపై తన సంఘమును కట్టుదును అని వారు సరిగా గ్రహించు కొనిరి. గనుక గొప్ప బండయైన మెస్సీయపై ఆయన కుమారత్వముపై మన ప్రభువు యొక్క సంఘము స్థాపించబడి యున్నది.దానికి వేరొక పునాది లేదు.

యేసే క్రీస్తని, దేవుని కుమారుడని పేతురు ఒప్పుకొనిన దానిని నిర్దేవులు కాదని నిరూపించగలిగిన యెడల సంఘమంతమయు తక్షణమే శిధిలమై పడిపోవును. అయితే అలంకార రూపకముగా యేసు తన సంఘమును కట్టిన గొప్ప బండ ఈ సత్యమే.

**3. సంఘ నిర్మాణము భావియై యుండెను:**

మనము నేర్చుకొనవలసిన మూడవ పాఠ మేమంటే ఈ సంభాషణ జరుగు నరికి సంఘము ఇంకను నిర్మించబడలేదు. కట్టుదును అను మాట భవిష్యత్తును సూచించుచున్నది. అబ్రాహాము గాని, మోషే గాని లేక బాప్తిస్మమిచ్చు యోహాను గాని ప్రభువు యొక్క సంఘమును స్థాపించలేదు. క్రీస్తు సంఘమును కట్టుదును అని చెప్పుసరికి వారందరు మృతిజెంది యుండిరి. బాప్తిస్మమిచ్చు యోహాను ఎన్నడు సంఘసభ్యుడు కాడు (మత్తయి 11:11).

క్రీస్తు యొక్క పునరుత్థానము తరువాత మొదటి పెంతెకొస్తునాడు యెరూషలేములో సంఘము స్థాపించ బడెను. పెంతెకొస్తుకు ముందు సంఘమును గూర్చిగాని లేక రాజ్యమును గూర్చిగాని చెప్పబడినప్పుడెల్ల అది భావిలో యున్నట్టే చెప్పబడెను; గాని ఆనాటి తరువాత సంఘము స్థాపించబడి యున్నట్లు మనము చదువగలము (మత్తయి 3:1,2; 6:9, 10; మార్కు 9:1, అపొ.కా. 1:6,8; 2:14; కొలస్స 1:13,14; ప్రకట 1:9). యెరూషలేము పట్టణములో సంఘము ఆరంభమగునని ప్రభువు ప్రవచించెను (యెషయా 2:2,3;జెకర్యా 1:16, లూకా 24:47; అపొ.కా. 2;11:15). గనుక సంఘము ఎప్పుడు, ఎక్కడ, ఎవరిచే స్థాపించబడెనో మానవుడు తెలిసి కొనగలడు. సంఘము పెంతెకొస్తునాడు యెరూషలేములో అపొస్తలుల ద్వారా క్రీస్తుచే స్థాపించబడెను.

**4. ఒకే ఒక్క సంఘమును స్థాపించుటకు**

క్రీస్తు వాగ్దానము చేసెను :

అంతేగాక, సంఘమును గూర్చి క్రీస్తు ఏకవచనములో మాటలాడెను. మతశాఖలు పేరులోను, సిద్ధాంతము లోను, ఆచరణలోను ఒకదానితో నొకటి భిన్నముగా యుండగా క్రీస్తు ఒకే ఒక్క సంఘమును స్థాపించెను. " ఈ బండమీద నా సంఘమును కట్టుదును" - సంఘములు అని బహువచనమును గాక సంఘము అని ఏకవచనమును ఆయన ఉపయోగించెను. అనేక స్థానిక సంఘములను గూర్చి బైబిలులో మనము చదువగలముగాని క్రీస్తు ఒకే సంఘము స్థాపించెను. సంఘము యొక్క ఏకత్వమును గూర్చి బైబిలు తరచువక్కాణించు చున్నది (1 కొరింథీ 12:12, 20-27, 8:5,6; ఎఫెసీ 1:22,23; 4:4-6). శరీరము ఒక్కటే. ఆ శరీరమే సంఘము. ప్రభువు ఒక్కడే ఏలాగు ఉన్నాడో అలాగే శరీరము కూడ ఒక్కటే యున్నది. గనుక క్రీస్తు సంఘములు అను పదము క్రీస్తుకు చెందిన స్థానిక సంఘములను సూచించుచున్నది. అవన్నియు ఒకే విశ్వాసమును, ఆచరణను కలిగియున్నవి. క్రీస్తుకు చెందిన స్థానిక సంఘములను సూచించుచున్నది. అవన్నియు ఒకే విశ్వాసమును, ఆచరణను కలిగియున్నవి. క్రీస్తు సంఘము లోని పాలనాంకము స్థానికి సంఘము. అది దాని పాలనపద్ధతిలో స్వతంత్రము కలిగి క్రీస్తు యొక్క పర్యవేక్షణలో పెద్దలచే నడిపింపబడును (అపో.కా. 14:23).

**5. రక్షింప బడినవారే సంఘము**

నా సంఘమును కట్టుదును అని క్రీస్తు పలికినప్పుడు దేనిని స్థాపించుటకు ఆయన ఉద్దేశించెను? ఈ ప్రశ్నకు జవాబుగా ప్రభువు సంఘమని పిలువబడే సంస్థకు వివిధ నామ కరణములు ఉపయోగింపబడినవి. ఉదాహరణకు:

1) ఈ సంస్థకు లోకమునకు గల సంబంధమును గూర్చి చెప్పుటలో అది సంఘము అని పిలువబడినది. సంఘము అనగా పిలువబడినవారని యర్థము. ఈ లోకమునుండి వేరై సువార్త వలన పిలువబడిన వారని యర్థము (యోహాను 15:19; 2 థెస్స 2:13,14).

2) దాని యొక్క ప్రభుత్వ కోణమునుండి పరికించిన అది రాజ్యము అని పిలువబడినది. ప్రభుత్వ శాఖలన్నిటి పైనను అధికారము కలిగి క్రీస్తు దానికి రాజుగా యున్నాడు. (మత్తయి 28:18; 1 కొరింథీ 15o24,25). మత్తయి 16:18, 19లో సంఘము, రాజ్యము అను పదములు ఒకే సంస్థను సూచించుటకుగాను క్రీస్తు వినియోగించెను. క్రీస్తు సంఘములో యుండుట యనగా క్రీస్తు రాజ్యములో యుండుటయే.

3. సంఘము యొక్క పాలన పద్ధతిని బట్టి పరికించిన అది శరీరము అని పిలువబడినది. క్రీస్తు దానికి శిరస్సుగాను క్రైస్తవులందరు దానిలో సభ్యులుగాను ఉన్నారు (రోమా 12:4,5).

4) అదొక కుటుంబముగా పరికించ బడినప్పుడు దేవుని యిల్లు అని చెప్పబడినది. దేవుని బిడ్డలందరు దానిలో అనగా సంఘములో సభ్యులుగా యున్నారు (1తిమో 3:15; రోమా 8:14-17).

5) సంఘము యొక్క ఆరాధనను బట్టి పరికించిన అది దేవుని ఆలయము అని పిలువబడినది (1 కొరింథీ 3:16,17; 6:10; 1 కొరింథీ 6:16). సంఘము ఒక భౌతిక ఆలయము లేక గుడి కాదు (అపొ.కా. 7:48; 17:24). దేవుడు దానిలో నివసించి ఆరాధింప బడువాడు గనుక అదొక ఆత్మీయ మందిరము. క్రొత్తనిబంధనలో సంఘము అను పదము ఒక గుడిని ఎన్నడును సూచించుటలేదు.

6) దానితో క్రీస్తుకు ఉన్న సంబంధమును బట్టి అది క్రీస్తు యొక్క వధువు, వ్యక్తిగత సభ్యులు ఆయన నామమము ధరింతురు (ఎఫెసీ 5:23-32; అపొ.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16).

ఒకే సంస్థ ఇన్ని విధములుగా ఎందుకు వర్ణించబడెనో మనము తెలిసికొనగలము. ఏలయనగా ఒక పురుషుడు సహోదరుడుగాను, భర్తగాను, తండ్రిగాను, వైద్యునిగాను, భారతీయుని గాను, క్రైస్తవునిగాను ఉండగలడు. అతడు ఒకడే అయినను ఆరుకోణములనుండి అతని మనము పరికింపవచ్చును.

దేవుని సంఘములోనికి ప్రవేశింపజేయు శాసనము లేఖనములలో విపులముగా వివరించబడినది. వాక్యమును వినుట ద్వారా క్రీస్తు దేవుని కుమారుడని కలిగే విశ్వాసము, గత పాపముల విషయమైన మారు మనస్సు,క్రీస్తునందలి విశ్వాసము యొక్క ఒప్పుకోలు, పాపక్షమాపణ నిమిత్తమైన నీటి బాప్తిస్మము దానిలో యున్నవి (మార్కు 16:15,16; రోమా 10:17; అపొ.కా. 2:38; 22:16). ఎవడైనను అట్లు దేవుని చిత్తమునకు లోబడిన యెడల ప్రభువతని రక్షించి తన సంఘమందు చేర్యుకొనును (అపొ.కా.2:47). ఒకడు ఏసమయ మందు ఏ విధముగా క్రైస్తవుడు లేక దేవుని బిడ్డయగునో అదే సమయమందు అదే రీతిగా అతడు సంఘ సభ్యుడగును.

రక్షింపబడుట, సంఘ సభ్యుడగుట వేర్వేరుగా యుండునని అనేకులు తలంతురు. సంఘములు (మత శాఖలు) అన్నియు మంచివే యనియు, దానిలో ఎవడైనను సభ్యుడు కాగోరుచున్నయెడల అతడు దానిలో తనకుగా తాను చేరవలెననియు అనేకులు భావింతురు. ఈ

భావములన్నియు బైబిలు జ్ఞానము లేకుండా మతశాఖల తత్వమును బట్టి అలోచించుట వలన కలుగును.

క్రీస్తు నిర్మించిన సంఘము ఒకడినామినేషన్‌గా బైబిలులో ఎన్నడు చెప్పబడలేదు. దానిలో ఎవడు తనకుగా తాను ఎన్నడు చేరినట్లు రికార్డు ఏమియు లేదు.

సంఘము అను పదము బైబిలులో రెండు ప్రాధమిక భావములలో ఉపయోగింపబడినది. 1) రక్షింపబడిన వారందరితో యున్న సార్వజనిక భావము. (ఉదా: మత్తయి 16:18; ఎఫెసీ 5:23). 2) ఒకచోట కూడుకొనుచు కలసి పనిచేయు చున్న క్రైస్తవుల సమాజమగు స్థానిక సంఘ భావము (ఉదా : 1 కొరింథీ 1:1,2; రోమా 16:16). ఒకే ఒక్క సంఘమున్నది, అది రక్షింపబడినవారి సమూహము. క్రీస్తుచే నిర్మింపడి అది ఆయనకే చెందినట్టిది. క్రొత్తనిబంధనలో సంఘము వాడబడిన భావమునకు ఏడినామినేషన్ కూడ సరిపోదు. "బైబిలులో బయలు పరచబడిన సంస్థకు లేక సంఘమునకు వేరుగా యుండి బైబిలులో లేని గుణములను కలిగిన ఒక మత సంస్థ డినామినేషన్" అని ఒకరు పలికిరి. దేవుని వాక్యములో లేని దానిని నమ్మకుండ, చేయకుండ, చెప్పకుండ, కలిగియుండకుండ ఏ డినామినేషన్ అయిన నిలబడియుండుట అసాధ్యము. డినామినేషన్నియు బైబిలులో యున్నదానిని కొద్దో గొప్పో బోధించుట వలన వారు డినామినేషన్లుగా తయారు కాలేదు.

సంగ్రహముగా, సువార్తకు లోబడి రక్షింపబడినవారి సమూహమే సంఘమని బైబిలు బోధించుచున్నది. శిరస్సుగా క్రీస్తు పాలన చేయును, మరియు ఆయన సంఘములో ఆయన ఆత్మ నివసించును. రక్షింపబడినవారు, సంఘము ఒక్కటే, రక్షింపబడినవారే సంఘము, క్రైస్తవులందరు (రక్షింపబడిన వారందరు) సంఘములో యుందురు. గనుక రక్షణ పొందుటకు ఒకడు క్రీస్తు సంఘస్థుడు కావలెను. ఒకడొక కుటుంబములో లేకుండ ఆ కుటుంబ సభ్యుడెట్లు కాలేడో అట్లే ఈ సంఘ సభ్యుడు కాకుండ యెవడును క్రైస్తవుడు కానేరడు. సరిగదా క్రీస్తు రాజ్యములో అనగా ఆయన గృహమైన సంఘములోనే రక్షణ యున్నది (కొలస్స 1:13,14; 1 తిమోతి 3:16).

– పెర్రి కోతమ్.

# మారుమనస్సు కఠినమైన ఆజ్ఞా ?

(Repentance : The hardest command ?)

బైబిలు దిగువ సంగతులను ప్రకటించుచున్నది. 1) మానవ జీవనంలో పాపం ఒక వాస్తవం. 2)ప్రతివాడు మారుమనస్సు పొందాలి. ఆదాము హవ్వల నుండి ఇశ్రాయేలీయులు నేర్చుకోవలసిన మొదటి పాఠం అది (ఆది.కా. 2,3). మానవ చరిత్ర అంతటిలోను ఆది నుండి అంతము వరకు పాపముల విషయమైన మారు మనస్సును గూర్చి బైబిలు చెప్పుచున్నది. పాపులు మారుమనస్సు పొందవలెనని ఆజ్ఞాపించుచున్నది. మరియు ప్రజలు మారుమనస్సు పొంద బాధ్యులని ప్రకటించుచున్నది.

మానవుడు మారుమనస్సు పొందగా దేవునిపై దాని ప్రభావమును లేఖనములు తెలియజేయుచున్నవి. ఒకని జీవితంలో యున్న పాపములు క్షమింపబడుటకు మారుమనస్సు అత్యవసరం (అపో.కా. 2:38). ఒకని పాపములు తుడిచి వేయబడాలన్నా, ప్రభువు సముఖమున విశ్రాంతి పొందాలన్నా అతడు మారుమనస్సు పొందాలి (అపో.కా. 3:19).

మారుమనస్సు అనగా ఏమిటో తెలిసికోకుండా ఒకడు మారుమనస్సు ఎట్లు పొందుతాడు? యేసుప్రభువు, అపోస్తలులు, క్రొత్త నిబంధన లేఖనములు బోధించిన మారుమనస్సును గూర్చి తెలిసికోకుండా ఒకడు మారుమనస్సు అర్థం చేసుకోలేడు! మారుమనస్సు లేకుండా విశ్వాసము, బాప్తిస్మము అనునవి వ్యర్థమే. అవి క్రీస్తులో క్రొత్త జీవితాన్ని కలుగజేయనేరవు.

మారుమనస్సు అనగా నీ జీవితమును మార్చుకొనుట. నీ జీవితాన్ని పాపమునుండి మళ్లించి దేవునివైపుకు త్రిప్పుటయని అర్థము. మారు మనస్సు నీ హృదయం పరిస్థితిని మార్చుటకు నడిపించునట్లు మనస్సును మార్చుకొనుట. అది నీ ప్రవర్తనను మార్చుటయని ఒకరు చెప్పారు. అదంతయు సత్యమే. అయితే నీ దైనందిన చర్యలలో దాని అర్థము నెరుగుదువా?

తప్పిపోయిన కుమారుని ఉపమానములో యేసు మారుమనస్సు యొక్క అర్థాన్ని వివరించారు (లూకా 15:11-24). ఒక మనుష్యుని చిన్న కుమారుడు, తనకు వయసు రాగానే తన తండ్రి యొక్కయు, అన్న యొక్కయు ఆధీనములో నుండి తప్పించుకోవాలనుకొన్నాడు. అతని యువక వయస్సు, అహంభావము అట్లు నడిపించాయి. ఆస్థిలో తనకు వచ్చు భాగము నడిగి దానిని పొంది అతడు

దూరదేశమునకు పోయాడు. అతడు తన ఆస్థినంతటిని దుర్వ్యాపారము వలన పాడుచేసికొనెను. అదంతయు ఖర్చు అయిపోయిన తరువాత ఆ దేశములో గొప్ప కరువు సంభవించగా అతనికి తినుటకు, ఎవడును ఏమియు ఇయ్యకపోయెను. అతడు యూదుడై యుండియు హేయమైన పందులు మేపు ఉద్యోగమునకు కుదిరెను (లేవి 11:2, 4,7,8). ఆకలికి తట్టుకొనలేక అతడు పందులు తిను పొట్టుతో తన కడుపును నింపుకొనగోరెను.

అట్టి అత్యవసర పరిస్థితిలో అతడు బుద్ధి తెచ్చుకొన్నాడు. తన కంటే తన తండ్రి సేవకులు మంచి స్థితిలో యున్నారని అతడు గ్రహించుకొనెను. అతడు తన తప్పులను గూర్చి తానే బాధ్యుడనని గ్రహించుకొనెను. ఆ క్షణంలోనే అతడు దేవునికిని తన తండ్రికిని విరోధముగా పాపము చేసెనని గ్రహించుకొనెను. దాని నుండి బయటపడడానికి నిశ్చయించు కొనెను.

అది కఠినమైన నిర్ణయం ! అతడు లేచి తండ్రి యొద్దకు వెళ్ళి తన పాపము నొప్పుకొని, సేవకులలో ఒకనిగా చేర్చుకొనుమని అడుగుటకు నిశ్చయించుకొనెను. అట్టి విన్నపము చేయుటకు అతనికి హక్కేమియు లేదు. కుమారునిగా యుండే అర్హత అతడు కోల్పోయాడు. అయితే అతడు తిరుగు ప్రయాణం మొదలు పెట్టాడు. అది సుదీర్ఘ ప్రయాణం. అతని తండ్రి అతనిని అంగీకరిస్తాడా? అతని ఆకలి తీరునా? తండ్రి అతని గూర్చి సిగ్గు పడునా? సేవకులలో ఒకనిగా నైనా చేర్చుకొనునా? ఫలితమేలా గున్నను సరే, అతడు లేచి తిరిగి వెళ్ళాడు.

మారుమనస్సు యొక్క శక్తివంతమైన వర్ణనయిది. మారుమనస్సును ఈ కథనము చక్కగా చిత్రీకంచుచున్నది. అతడు తన్ను తాను మోసగించుకొనుట ముగించుకొని తన జీవిత నిజపరిస్థితిని సరిగా అంచనా వేసుకొన్నాడు. తన పాపమును అపజయమును, పొరబాట్లను గ్రహించుకొన్నాడు. తన నిర్ణయాలను బట్టి తన జీవితంలో పాపము ప్రవేశించిందనే సత్యాన్ని అంగీకరించాడు. తన ప్రవర్తన విషయమైన తన బాధ్యత ను పూర్తిగా అంగీకరించాడు. తన దుష్క్రియ వలన తన ప్రవర్తన విషయమైన తన బాధ్యతను పూర్తిగా అంగీకరించాడు. తన దుష్క్రియ వలన తన తండ్రికి, దేవునికి వేదన కలిగించానని అంగీకరించాడు. అతని పనికిమాలిన ప్రవర్తనను మార్చుకొన్నాడు. పందుల పాకలో నుండి బయటపడ్డాడు. ఇంటికి చేర్చుకొన్నాడు. తనను గూర్చిన సత్యాన్ని ఒకప్పుకొన్నాడు.

రిక్ జాన్సన్‌గారు, రిక్కీగూటం గారు వాక్యపరిచర్య చేసిరి. సోదరులు యన్. మోజెస్, యం.జోసఫ్, జి. చిట్టి బాబు గార్లు తదితర సోదరులు ప్రార్ధనలలోను, పాటలలోను, పరిచర్యలోను చక్కగా సహకరించిరి. తదుపరి రిక్కీగారు, జాన్సన్ గారు పెళ్లి కూతురుమ్మ చెరువు, పెనుమంచిలి, కరుగోరుమిల్లి, పెదగరువులలోయున్న సంఘములను దర్శించి సహోదరులను విశ్వాసమునందు బలపరచిరి.

2010 ఫిబ్రవరి 24,25,26 తేదీలలో ఓదురులో యున్న క్రీస్తు సంఘము 15వ వార్షిక సువార్త కూటములు నిర్వహించిరి. సోదరులు రిక్కీగూటం, జాషువాగూటం, మల్లేశ్వరరావు, ప్రసన్న , విజయ కుమార్ గార్లు వాక్యపరిచర్య చేసిరి. కూటముల అనంతరం 11 మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. ఓదూరు సంఘసువార్తికులు సోదరులు పి. సుందర్రావ్ గారు అనారోగ్య కారణంగా కూటములకు హాజరు కాలేకపోయినను, ఆయన సతీమణి యొక్క విశ్వాస ప్రార్ధనల వలనను, స్థానిక సంఘనాయకులు నర్సింహమూర్తి యువకులు బి.ఎల్. రాజు గారు శ్రీనివాస్ గార్ల కృషి వలనను కూటములు విజయవంతముగా జరిగెను. ఆఖరి రోజున అందరికీ ప్రేమ విందు జరిగెను. సోదరులు బి.ఎల్. రాజు గారు తాను వ్రాసిన పాటలను ముద్రించి సంఘమునకు నేర్పించి ఆత్మీయముగా కూటములను ముందుకునడిపించిరి. సోదరులు పి.సుందర్రావుగారి ఆరోగ్యము నిమిత్తము అందరు ప్రార్ధన చేయమనవి.

2010 ఫిబ్రవరి 26 వతేదీ శుక్రవారం తుని మండలం బచ్చిరెడ్డిపాలెంలో సువార్తికుల సదస్సు రిక్కీగూటం గారు ఆధ్వర్యములో జరిగెను. ఆ సదస్సుకు ఉభయగోదావరి జిల్లాలనుండి ఖమ్మంజిల్లా నుండి కూడ పలువురు సువార్తకులు హాజరైరి, రిక్కీగూటంగారు వి.బాబీ (అమాలపురం) గార్లు చక్కటి వాక్య పరరిచర్యచేసిరి. సోదరులు యన్. మోజెస్ గారు, తదితరులు ప్రార్ధనలలోను పాటలలోను సహకరించిరి అక్కడ యల్. శాంతారావు గారు పనిచేయుచున్నారు.

## మీ కొరక గొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500 రూ॥లు అగును . గాని మీరు 85/– రూ॥లు మాత్రమే. మాకు M.O పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిలు విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి:

***Satya Vani***

**#7-9-35, Sambamurty Street,**

**Kakinada - 533 004. Ph: 0884- 2363722**

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2009-2011

To

From:

SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication. Sambhamurthy St. Kakinada - 533 004